**BRICS అభివృద్ధి భాగస్వామ్య నిర్దేశకుల సమావేశము, న్యూ ఢిల్లీ (ఆగష్టు 6-7, 2016)**

ఆగష్టు 03, 2016

2016 సంవత్సారానికి BRICS చైర్ గా, BRICS అభివృద్ధి భాగస్వామ్య నిర్దేశకుల (DPA) సమావేశాన్ని ఆగష్టు 6-7, 2016 లలో న్యూ ఢిల్లీ లో నిర్వహించే అవకాశాన్ని భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రాలయం పొందింది. రష్యా అధ్యక్షతన డిసెంబర్ 2015 లో మొదలయిన చర్చలను, ఈ సంవత్సరపు విషయమైన 'బాధ్యతాయుతమైన, అందరిని కలుపుకున్న మరియు సంయుక్త పరిష్కారాల నిర్మాణం' ను అనుసరించి, ఇప్పటి సమావేశము ముందుకు తీసుకువెళ్తుంది.

అభివృద్ధి సహకార రంగంలో ప్రపంచ, జాతీయ మరియు రంగ పరంగా ప్రాముఖ్యత వున్న కీలక అంశాలపై సలహాలు పంచుకోవటానికి మరియు ఈ రంగంలో వైధానిక చర్యల ద్వారా సవాళ్ళను ఎదుర్కోవటం మరియు తగ్గించటం, ఇంకా ఉత్తమ విధానాల పై జ్ఞానాన్ని పంచుకోవడానికి BRICS DPA లకు ఈ సమావేశం ఒక వేదికను అందిస్తుంది. అభివృద్ధి సహకారం యొక్క అనేక కోణాలను అన్వేషించ టానికి గాను భారత విదేశీ వ్యవహారాల మంత్రాలయం, విద్యావేత్తలు మరియు సంఘంలోని ప్రముఖ వ్యక్తుల తో ఏర్పాటైన త్రిముఖ వేదిక, ఫోరం ఫర్ ఇండియన్ డెవలప్మెంట్ కోపరేషన్ (FIDC) సభ్యులతో కూడా వీరు ముఖాముఖీ జరిపే అవకాశం కూడా ఏర్పాటు చేయటం జరిగింది.

పాల్గొంటున్న దేశాల డెలిగేషన్ లకు (బ్రెజిల్ కు) న్యూ ఢిల్లీ లోని ఎంబసీ ఆఫ్ బ్రెజిల్ నుండి Mr ఫబిఅనో బుర్ఖర్ట్, (రష్యా కు) అంతర్జాతీయ అభివృద్ధి మరియు కామన్ వెల్త్ ఇండిపెండెంట్ యొక్క స్టేట్స్ ఫెడరల్ ఏజెన్సీ లోని అంతర్జాతీయ సంస్థలు, విదేశాలలో నివసిస్తున్న కంపేట్రిఎట్లు మరియు అంతర్జాతీయ మానవతా సహకారం (రోస్సోత్రుడ్నిచేస్త్వో) విభాగం నుండి Mr మిఖైల్ ఏర్మోలోవ్, (భారత్ కు) విదేశీ వ్యవహారాల మంత్రాలయం లోని డెవలప్మెంట్ పార్టనర్ షిప్ అడ్మినిస్ట్రేషన్-II సంయుక్త

కార్యదర్శి, Mr దినకర్ ఆస్థాన మరియు (సౌత్ ఆఫ్రికా కు) అంతర్జాతీయ సంబంధాలు మరియు సహకారం విభాగం నుండి మిస్ దినెబ మత్లకో నేతృత్వం వహించారు. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా కు న్యూ ఢిల్లీ లోని వారి దౌత్య కార్యాలయం ద్వారా ప్రాతినిధ్యం జరుగుతుంది.

న్యూ ఢిల్లీ
ఆగష్టు 03, 2016